# ఓ కన్నీటి కథ



"హైలెస్సా.... హైలెస్సా... ఐసా.
.. హైలెస్సా" అన్ని గొంతులూ కలిపి ఒకే కంఠంలోంచి వస్తున్నట్లుగా లయబద్ధంగా వినవస్తోంది పాట.

పడవకు ఓ మూలగా కూర్చున్నాను నేను.

మనస్సు బావోలేనప్పుడు నా జీవితం నాకెదురుతిరిగి వెక్కిరించి సమస్యలను

## రవితేజ

సృష్టించినప్పుడు నా హృదయకల్లోలాన్ని లా సముద్రుడితో వెల్లడించుకోవడం నాకలవాటే.

తీరానికి నెమ్మదిగా దగ్గరవుతోంది పడవ.

సముద్రం గంభీరంగా విశాలంగా ఉంది.

తీరం దగ్గర ఉవ్వెత్తున లేచి పడే కెరటాలు తీరం దూరమయ్యాక లేవు. విశాలమైన సముద్రం పిపీలికంలాంటి మనిషి అస్తిత్వాన్ని ప్రశ్నిస్తోంది.

పడవలో దాదాపు పది పన్నెండు మందున్నారు.

**ఏటి మీద ఇసిరిన వలలో పడితే... ఓ బొమ్మిడాయి లేకుంటే బొచ్చెలో బొమ్మరాయి...!**

ముక్కాని పట్టడం వల్లా, గెడ వెయ్యడం వల్లా వారి కండలు మెలితిరిగి, ఉదయకాలపు అరుణారుణ కాంతిలో నిగనిగలాడుతున్నారు .

వారి పెదవులపై స్వచ్ఛమైన చిరునవ్వు కదులుతోంది. అమాయకత్వం తప్ప మరొకటి తెలియని మనుష్యుల్లా ఉన్నారు. కష్టపడడం తప్ప ఇంకొకటి తెలియని మరల్లా ఉన్నాయి వాళ్ళ శరీరాలు.

లయబద్ధంగా గెడవేస్తున్నారు.

నీలిసముద్రం తెల్లదనాన్ని సంతరించుకుంది. సూర్యుడి ఏటవాలు కిరణాలు నీటిమీద పరావర్తనం చెంది కెరటాలు తళతళా మెరుస్తున్నాయి.

మొదటిసారి వల విసరడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

నలుగురు కలిపి వల విప్పారు.

గాలిలోకి ఎగిరి జల్లెడలా సముద్రం మీద పడింది.

నేను కుతూహలంగా చూడసాగాను. నెమ్మది గా నీటిలోకి దిగి అదృశ్యమైపోయింది వల.

పడవ నెమ్మదిగా కదులుతోంది. సముద్రం కూడా.

"అదిగో అటు చూడు" అన్నాడు చంద్రయ్య.

దూరంగా సముద్రంలో ఏదో ఆకారం కనబడింది.

"అదే ట్రాలర్. మొన్నే మనూరికి వచ్చింది.

"పెదరాజు గారు కొన్నారట అదేదో దేశంనుంచి"

వాళ్ళు చూస్తూండగానే ఆ ట్రాలర్ సముద్రంలోకి అదృశ్యమైంది. వల నెమ్మదిగా పైకి లాగుతున్నారు. ఉత్సుకతతో చూశాను.

పూర్తిగా వలపైకి వచ్చింది. అందరి మొహాల్లో నిరాశ కొట్టొచ్చినట్టు కనబడింది. వలలో చిన్న చేపలు, రాళ్ళు, నీటినాచు తప్ప ఇంకేమీ లేదు.

"అపశకునం" గొణుక్కున్నాడు చంద్రయ్య

నాకు జాలేసింది. దురదృష్టదేవత ఇంకా నా వెన్నంటే వస్తోందా?

వేట ఇంకో రెండు గంటలు సాగింది. ఫలితం అంతంత మాత్రంగానే ఉంది. పడవ కొద్ది చేపలతో నిండింది. చేపలు లాభదాయకం కాదు. ఇంకేమీ దొరక్కపోతే ఆ సంగతి వేరుగానీ... రొయ్యలు దొరికితే వలలో పడ్డ చేపల్ని కూడా మళ్ళీ సముద్రంలోకే వదిలేస్తారు. జాలర్లు పడవలో ఏ మాత్రం చోటున్నా దాన్ని రొయ్యలతో నింపడానికి ప్రయత్నిస్తారు. ఈసారి కనీసం చేపలు కూడా దొరకలేదు.

ఎండ తీక్షణత ఎక్కువయ్యింది.

నల్లటి శరీరాలమీద చెమట మెరుస్తోంది. వాళ్ళ జుట్టులోంచి ధారగా కారుతోంది. తూర్పునదొరక్కపోతే ఉత్తరానికి, ఉత్తరం వైపు దొరక్కపోతే దక్షిణానికి ప్రయాణం చేస్తున్నారు. అయినా లాభంలేకపోయింది. అందరి మొహాల్లో నిరాశ తాండవిస్తోంది.

"ఈ ట్రాలర్లొచ్చినాక మన నోట్లో మన్నే!" నిస్పృహతో అన్నాడు చంద్రయ్య.

"పెనంలోంచి గరిటతో దేవేసినట్టు సముద్రం లోంచి రొయ్యలన్నీ పట్టుకుపోతున్నారాళ్ళు! ఇంగ మనకేం దొరుకుతాది బూడిదే!" మరొకటి ఆవేదన.

ఈసారి వల అంత తొందరగా రాలేదు. ఇంకా ఇద్దరు పట్టిలాగాల్సొచ్చింది. నా పక్కన కూర్చున్న చంద్రయ్య ఒక్క ఉదుటున లేచి వెళ్ళి "నెమ్మదిగా ఒరేయ్! నెమ్మదిగా" అంటూ అరిచాడు



ప్రియుడు ఆమె ముఖాన్ని దగ్గరగా తీసుకుని ముద్దుపెట్టుకోబోతున్న సమయంలో 'టకటక' మంటూ చప్పుడయింది దాంతో

'అది తలుపుచప్పుడు కాదులే...! టెన్షన్ తో నా మోకాళ్ళు ఒకదానికొకటి కొట్టుకుంటున్నాయి...!' చెప్పాడతను.

ఎస్.వి. మహేష్‌బాబు, అనంతపురం

ఊపిరి బిగపట్టాను!

వలను నెమ్మది నెమ్మదిగా పైకి లాగుతున్నారు.

అక్కడ ఉద్విగ్నత చోటు చేసుకుంది.

అందరి మొహాలు నెత్తురు చుక్క లేనట్టు పాలిపోయాయి.

వలకి ఓ మూల పెద్ద బండరాయి ఉంది. నీళ్ళపైకి రాగానే ఆ బరువుకి ఆగలేక వల తిరిగి పెద్ద శబ్దంతో బండరాయి నీటిలోకి జారిపోయింది.

వల ఓ మూల పూర్తిగా చిరిగిపోయి పనికి రాకుండా పోయింది. నిరుపేదలైన జాలర్లకి అది సామాన్యమైన నష్టం కాదు.

ఆ నావలో స్మశాన నిశ్శబ్దం పరుచుకుంది.

సాయంత్రపు చీకట్లు నెమ్మదిగా ముసురుకొంటున్నాయి.

పడవ వెనక్కి తిరిగింది.

చాలామంది మౌనంగా కూర్చుండిపోయారు. ఆశ చావని వాళ్ళు ఇంకా వల విసిరిపైకి తీస్తూనే ఉన్నారు. ఖాళీగా వస్తున్న వలను చూసి నిరాశ పడుతూనే ఉన్నారు.

పడవ మాత్రం ఆశనిరాశల మధ్య ఊగే మనిషి జీవితంలా తీరంవైపు సాగిపోతోంది.

"చంద్రయ్యా!" పిలిచాను

"ఏంది దొరా!"

"తిరిగి వెళ్ళిపోవడమేనా?!"

"ఇంకేం చేస్తామయ్యా?"

కొద్దిసేపు మౌనంగా ఉండి "ఇంకోసారి ప్రయత్నిద్దాం చంద్రయ్యా" అన్నాను.

"చీకటి పడుతోంది కదయ్యా!"

"చీకట్లో వల వెయ్యడం అలవాటే కదా!"

"అవునమకో దొరా! కానీ ఈరోజు జలం కనికరించలేదే?"

"కనికరిస్తుందని నాకెందుకో నమ్మకం ఉందయ్యా!"

"ఎలాగేవిటి?"

ఎలాగని చెపుతారు? సిక్స్త్ సెన్స్‌కి తెలుగు తెలీదే? మౌనంగా ఉండిపోయాను.

నేనంటే గౌరవముంది అందరికీ. నా మౌనాన్ని చూసి మనస్సు నొప్పించానేమో అనుకొని ముక్కానిని రెండు చేతులతోనూ పట్టుకుని "సెప్పు బాబూ! కుడికా, ఎడమకా?" అడిగాడు చంద్రయ్య.

చంద్రయ్య మొహంలోకి చూశాను.

చంద్రయ్య నవ్వాడు.

నేనూ నవ్వి "కుడికి" అన్నాను.

పడవ సర్రున మలుపు తిరిగింది.

అందరూ ఆశ్చర్యంగా ముక్కాని వైపు చూశారు.

చంద్రయ్య లేచి "వల ఎయ్యండ్రా! ఆఖరి అదృష్టం చూసుకుందాం" అని అరిచాడు.

వెన్నెల్లో అతడి నల్లటి ఒళ్ళూ, సముద్రంలోని నీలినీళ్ళు తళతళా మెరుస్తున్నాయి.

యువకులలో హుషారొచ్చింది!

వల మళ్ళీ జల్లెడలా సముద్రంమీద పడింది.

అయిదు పది పదిహేను నిమిషాలు!

వల నెమ్మదిగా పైకి లేస్తోంది.

ఊపిరి బిగబట్టాను.

వలపైకి వస్తోంటే "ఓహ్" అన్న శబ్దం నా నోటి నుండి అప్రయత్నంగా వెలువడింది.

వలనిండా మెరుస్తూ సన్నగా కదులుతూ పుంజెలకొద్దీ రొయ్యలు!


చంద్రయ్య గొంతు వినిగిపోయేలా "రేయ్! పదకొండు పదిహేను రోయ్!" అని కేకపెట్టాడు ఆనందం పట్టలేక.


సాధారణంగా పదకొండూ పదిహేను సైజు రొయ్య దొరకదు. దొరికిందంటే పండగే!

జాలర్ల చేతులు మిషన్లలా పనిచేస్తున్నాయి. వలను ఖాళీ చేసి మళ్ళీ విసిరారు!

అంతర్లీనమైన నీటి ప్రవాహంతోబాటు గుంపులు గుంపులుగా వస్తున్న రొయ్యలు వలలో పడి పడవలోకి చేరుతున్నాయి. గంటలో పడవ నిండింది.

జాలర్ల ఆనందానికి అంతులేదు. ఉన్నది పడవ






కాకపోతే ఎగిరి గంతేసి నాట్యంచేసే వాళ్ళే!

నా పెదవులమీద నవ్వు!

చంద్రయ్య మొహంలో నవ్వు!

సముద్రం మీద వెన్నెలలా నవ్వు!

జాలర్ల చేతులు లయబద్ధంగా కదులుతున్నాయి

చంద్రయ్య ముక్కాని పట్టుకున్నాడు.

''హైలెస్సా.... హైలెస్సా... ఐసా'' పదిగొంతులు ఒకే కంఠంలోంచి వస్తున్నట్టుగా పాట!

నేను వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాను. సముద్రం మీద నుండి వీస్తోన్న గాలి మనసును సేదతీరుస్తోంది. పడవ తీరం వైపు సాగిపోతోంది.

వడ్డుకు వరుసగా పడవలు వచ్చి చేరుకొంటున్నాయి. ముందు వచ్చిన వాళ్ళు అందరూ విశ్శబ్దంగా విరాళగా ఉన్నారు. ఫిల్టర్ పరుకు రాక తెల్లమొహం వేసుకుని చూస్తున్నారు.

నేమున్న పడవ వడ్డుకు చేరగానే 'వార్త' దావానలంలా పాకిపోయింది.

''ఏపేపు దొరికినయ్?!'' ప్రశ్న.

''పదకొండూ పదిహేను రొయ్'' సంభ్రమం

''రే జగ్గా! రారో'' అరుపు

పడవలోంచి దిగిన వాళ్ళు బైటివాళ్ళకి జవాబు చెబుతున్నారు.

క్షణంలో అక్కడి పరిస్థితి మారిపోయింది.

ఇళ్ళకెళ్ళిన వాళ్ళు పరుగెత్తుకు వస్తున్నారు.

పడవలో లాంతర్లు అమరుస్తున్నారు.

అంతా హడావుడి! కలకలం

వేటకాని వింటినుండి వెలువడిన బాణాల్లా ఒకదాని తరువాతొకటిగా పడవలు సముద్రంలోకి దూసుకుపోతున్నాయి.

రాత్రని లేదు, పగలని లేదు!

ఎండని లేదు, చీకటని లేదు!

కష్టానికి తగ్గ ఫలితం దొరుకుతుందా లేదా? అన్న ఆలోచన లేదు. అదృష్టాన్ని వెతుక్కుంటూ రెక్కలు ముక్కలు చేసుకోవడమొక్కటే తెలుసు.

బ్రోకర్లు సరుకు చుట్టూ చేరారు.

''ఎంత?''

''మీకు తెలియందేముంది బాబూ?!'' చేతులు నులుముకుంటూ అన్నాడు చంద్రయ్య.

జాలర్ల కళ్ళలో ఆశతో కూడిన కుతూహలం—

బ్రోకర్ల కళ్ళలో తెలివితో కూడిన హాలాహలం

'''నలభై రూపాయలు''

జాలర్లు ఉలిక్కి పడ్డారు.

''నలభై రూపాయలా?!

''తొందరగా చెప్పండి''

మనిషిని తొందరపెడితే మనసు బలహీనమవుతుందనే టాక్‌టిక్స్ బ్రోకర్లకు బాగా తెలుసు.

''చాలా తక్కువ బాబూ!''

''నువ్వే చూపివవ్! వంద పడవలెల్లినాయ్! అవి తిరిగొచ్చేయంటే ముప్పై ఎనిమిది రూపాయలైపోతుంది ధర''

అదీ నిజమే!

సరుకు అమ్ముడు పోదేమోనన్న భయం జాలర్లని మెట్లు దింపుతుంది. నిలవ చేయడానికి వనరులు లేవు వాళ్ళ దగ్గర (ప్రభుత్వమా! ఏం చేస్తున్నావు ప్రభుత్వమా!)కాబట్టి ఏదో ధరకు అమ్మెయ్యాలి.

కొంచెం బెట్టు చేస్తే దిగివస్తారని బ్రోకర్లకున్న నమ్మకం జాలర్లకి లేదు.

చంద్రయ్య క్షణం తటపటాయించాడు.

బ్రోకర్లలో ఎవరో ''సరే నలభైన్నర ఏసుకో!'' అనబోవడం గమనించి నేను చంద్రయ్యని వారించేలోపే అతడనేశాడు ''సరే బాబూ!'' అని.

పది నిమిషాల్లో సరుకు చేతులు మారింది.

జాలర్ల కళ్ళలో ఆనందం. తాత్కాలికంగా దొరికిన డబ్బు చాలు!

వదిలిన డబ్బు ప్రసక్తిలేదు!

దక్కిందే ప్రాప్తం

జాలర్ల వద్ద తక్కువ రేటుకు కొని మళ్ళీ వాటిని మూడింతలకు అమ్మి బ్రోకర్లు, వ్యాపారస్తులు అంతస్తులపై అంతస్తులు కట్టి ఆకాశానికెదుగుతున్నారు. కానీ జాలర్లు మాత్రం తినడానికి తిండి, కట్టడానికి గుడ్డ, ఉండడానికి నీడ లేక కనీసం వల చిరిగితే మరొకటి కొనే తాహతు కూడా లేక అంధకారంలోకి పయనిస్తున్నారు.

ఎక్కడుంది సామాజిక న్యాయం?

''ఎళ్ళొస్తాం దొరా!'' జాలర్లు—

ఆలోచనల్లోంచి తేరుకుని తలూపాను.

''ఆ దొర రాకుంటే అలాగే ఎళ్ళొచ్చేవాళ్ళం'' ''ఇంతోటి లాభం ఉండేది కాదు'' అనుకుంటున్నారు.

నాకా ఆనందం లేదు. మనిషికి మనిషి చేసే అన్యాయాన్ని చూడడం. మనిషిగా మారాక మొదటిసారి ఎయిర్ కండిషన్డ్ రూముల్లో తీసుకునే డెసిషన్స్ పరిణామాలు అన్యాయానికి దారి తీస్తాయన్న విషయం గుర్తుకు రాకుండా గుమాస్తాలు, యజమానులు వదలబోస్తారు.

జాలర్లు వలేసి పట్టుకున్న రొయ్యల తాలూకు డబ్బుట్టుకుని ఇళ్ళకెళ్ళిపోయారు. బ్రోకర్లు వలేసి జాలర్లని పట్టుకోవడానికి ఇంకా ఆలస్యమవుతుందని 'టీ'కి వెళ్ళారు.

నేనొక్కడ్నే మిగిలాను.

ఎదురుగా మనిషి పాపంలాంటి అంతులేని సముద్రం!

దాన్ని క్షమిస్తున్నట్టు మీద తెల్లని వెన్నెల!

మనస్సులో ఘర్షణలా పడిలేచే కెరటాలు!

రెండు జేబుల్లో చేతులు పెట్టుకుని ఒడ్డు వెంబడే నడవసాగాను!

అంతా నిర్మానుష్యంగా ఉంది.

సముద్రం మీద నుండి వస్తున్న గాలి జాలిగా నన్ను పరామర్శించి ముందుకు సాగుతోంది.


ఎవరో యువకుడు చిన్న దొప్పలో కూర్చుని గెడవేసి తోస్తూ విషాదంగా పాడుతున్నాడు...

సముద్రమంతా ఊడ్చిమీ చేతుల్లో పోశాం!

ఒక్క రొయ్య కూడా లేదిక!

మమ్మల్ని అన్యాయం చెయ్యకండి

రావాల్సిన డబ్బులు న్యాయంగా ఇవ్వండి. ○



'నేను స్టేజీ మీదకెక్కి బాధాకరమైన డైలాగులు చెప్తూ, నటిస్తుంటే ప్రేక్షకులంతా ఒకటే ఏడుపు.. తెలుసా' గొప్పగా చెప్పాడు మొదటివాడు.

'అదేమంత గొప్ప విషయమని, నేను చచ్చిపోయినట్టు నటిస్తే ఇన్సూరెన్సు కంపెనీ వాళ్ళు మా ఆవిడకి డబ్బులు కూడా ఇచ్చేశారు' అన్నాడు రెండోవాడు.

గొల్లపూడి శైలజ, హైదరాబాద్